క్లుప్తంగా

ఉచిత మెగా హెల్త్ క్యాంప్

జనగామ: పట్టణంలోని కామాక్షి ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్, వాసవి గెలాక్సీ క్లబ్, గెలాక్సీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రైవేటు ఆస్పత్రి సౌజన్యంతో కార్డియాలజిస్ట్ డాక్టర్ జి.దామోదర్‌రెడ్డి, రేడియో డయాగ్నోసిస్, డాక్టర్ బి.నాగతేజ ఆధ్వర్యంలో ఆయా రకాల ఆరోగ్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ గందె వేణు, వాసవీ గెలాక్సీ అధ్యక్షుడు ఐత శ్రీకాంత్, సెక్రటరీ టీ.ప్రసాద్, కోశాధికారి బుస్సా పాండు, వాసవి వనితా క్లబ్ గెలాక్సీ అధ్యక్షురాలు తొడుపునూరి కవిత, సెక్రటరీ కలకుంట్ల అన్నపూర్ణ, కోశాధికారి వంగపల్లి వనిత, క్లబ్ సభ్యులు వి.శేఖర్, కె.సంతోష్, జి.శ్రీను, జి.ప్రవీణ్, రాజు, నటరాజు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

జనగామ రూరల్: పట్టణంలోని రాజరాజేశ్వరి అనాథ వృద్ధాశ్రమంలోని మహిళా వృద్ధులకు జిల్లా వీర మహిళ సంఘం అధ్యక్షురాలు మల్యాల హేమ ఆదివారం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరలతో పాటు దోవతులు, బియ్యం అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్‌రాజు మాట్లాడుతూ మల్యాల హేమ వృద్ధులకు బాసటగా నిలవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు సల్ల మహేష్, అంబాల శివనాథ్, బింగి నరసింహులు, దుబ్బాక వీరస్వామి తదితరులు ఉన్నారు.

దాతలకు సన్మానం



బచ్చన్నపేట : బచ్చన్నపేట శివారు ఎద్దుగూడెంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు ముదిరాజ్ సంఘం నాయకులు తిరుగువారం సందర్భంగా ఆదివారం ఘనంగా సన్మానించారు. అలాగే బీఆర్ఎస్ జిల్లా నాయకులు, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొండి వెంకట్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ కొండ హరికృష్ణ, వార్డు సభ్యులు హరీష్, నాయకులు గిరబోయిన అంజయ్య, బాలసిద్దులు, బొమ్మెన ఆంజనేయులు, ఎద్దు ప్రభాకర్, సత్యం, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

పాలకుర్తి టౌన్: మండలంలోని చెన్నూరుకు చెందిన బాలబోయిన నాగరాజు ఇటీవల మృతి చెందగా 2002–2003 సంవత్సరం పదో తరగతికి చెందిన బ్యాల మిత్రులు ఆదివారం మృతుడి కుటుంబానికి రూ.50 వేల ఆర్థికసాయం, ఒక క్వింటా బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. బాల్య మిత్రుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.
స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండలోని వివిధ వార్డులకు చెందిన నారదాసు పాపమ్మ, పండుగ కొమురమ్మ, మారపాక వివేక్, ఎల్లమ్మ, ఎల్లయ్య, బలిజ ఆగమల్లమ్మ, మారపాక వెంకటమ్మ, వేణుముద్దల దామోదర్‌రెడ్డి ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున ఆర్థికసాయాన్ని వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి ఆదివారం అందించారు.

5న ఆత్మీయ సమ్మేళనం

కొడకండ్ల : ఈ నెల 5న మండలంలోని రామన్నగూడెంలో ఉదయం 9 గంటలకు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ తెలిపారు. ఆదివారం లక్ష్మక్కపల్లిలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు–ఉషాదయాకర్‌రావు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. మండలంలోని లక్ష్మక్కపల్లి, పెద్దబాయితండ, రామన్నగూడెం, బోడోనికుంటతండ, చెరువుముందు, నీలిబండ తండాల ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ జ్యోతి, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ వెంకటేశ్వర్‌రావు, రాంకోటి, కృష్ణమూర్తి, ప్రేమ్‌కుమార్, శ్రీను, పుల్సింగ్, తుకారాం, సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారికంగా దొడ్డి కొమురయ్య కార్యక్రమాలు

దేవరుప్పుల : నిజాం సర్కారు నుంచి విముక్తి పొందుటకు ఆవిర్భవించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది,. ఏప్రిల్ 3న జయంతి, జులై 4న వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వపరంగా నిర్వహించేందుకు ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులో పేర్కొన్నారు. ఇలాంటి తరుణంలో కొమురయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులుగా కడవెండికి చెందిన అధ్యాపకులు అస్నాల శ్రీనివాస్ కొనసాగుతున్నారు. ఉత్తర్వులు జారీ చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

కొడకండ్ల : పాపన్న విగ్రహానికి పూల మాల వేస్తున్న చైర్మన్ రాము



స్టేషన్‌ఘన్‌పూర్: పాపన్న చిత్రపటానికి పూలమాల వేస్తున్న జెడ్పీటీసీ మారపాక రవి



చిల్పూరు : పాపన్న ఫ్లెక్సీకి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రమేష్



పోరాటయోధుడు సర్వాయి పాపన్నగౌడ్

నిజాం నిరంకుశ పాలనపై వీరోచిత పోరాటం చేసి, తిరుగులేని నాయకుడిగా పరిపాలన సాగించిన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. పాపన్న గౌడ్ వర్ధంతిని ఆదివారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికారి బి.రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను కొనియాడారు. జనగామ, కొడకండ్ల, చిల్పూరు, స్టేషన్ ఘన్‌పూర్, తరిగొప్పుల, దేవరుప్పుల, రఘునాథ పల్లి, పాలకుర్తి, జఫర్‌గడ్ మండలాల్లో పాపన్నగౌడ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూ లమాలవేసి నివా ళు లర్పించారు. ఆర్డీఓ మధుమోహన్, కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి గోపి, వెంకట మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



జనగామ : మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



పాలకుర్తి టౌన్: రాజీవ్ చౌరస్తాలో..



రఘునాథపల్లి: ఖిలాషాపూర్‌లో పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



తరిగొప్పులలో నివాళులర్పిస్తూ..

సత్యనారాయణ సేవలు మరువలేనివి



సంతాపం తెలుపుతున్న లయన్స్‌క్లబ్ బాధ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, క్లబ్ జిల్లా కేబినెట్ కార్యదర్శి మాచర్ల సత్యనా రాయణ చేసిన సేవలు మరువలేనివని క్లబ్ జిల్లా గవర్నర్ కన్నా పరుశరాములు అన్నారు. సత్యనారాయణ ఇటీవల మృతిచెందగా ఆయన సంతాపసభను లయన్స్‌క్లబ్ పీడీజీ కేసీ జాన్‌బన్నీ అధ్యక్షతన ఆదివారం మండలంలోని శివునిపల్లిలో ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చిత్రపటం వద్ద పూలు వేసి సంతాపం తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఏర్పాటుకు సత్యనారాయణ చేసిన కృషి, క్లబ్ తరఫున ఆయన చేసిన సేవలను కొనియాడారు. శ్రీతిరుమలనాథస్వామి దేవస్థానం పునరుద్ధరణకు పాటుపడ్డారన్నారు. కార్యక్రమంలో పీడీజీలు రాజిరెడ్డి, కేసీ జాన్‌బన్నీ, శ్రీనివాసరావు, లక్ష్మీనర్సింహరావు, ఘన్‌పూర్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, కార్యదర్శి ఆమంచ మధుసూదన్, పి.వెంకటేశం, కుసుమ రమేష్, నరేష్, సంపత్, ఉపేందర్, ఎండీ.ఖాజా, సంతోష్, జయప్రకాష్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

జనగామ రూరల్: మండలంలోని ఓబుల్‌కేశ్వాపూర్ పాఠశాలలో ఆదివారం 1995–96, 97–98 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠాలు నేర్పిన గురువులను సన్మానించారు. చిన్న నాటి స్నేహాన్ని పదికాలాల పాటు అలాగే ఉండేలా చూసుకోవాలని గురువులు సూచించారు. కార్యక్రమంలో గురువులు గంగరాజు లక్ష్మణరావు, మొగుళ్ల రాంరెడ్డి, కుమారస్వామి, బిక్షపతి, రాజేందర్ రెడ్డి, వా ణి పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ఉషోదయ గార్డెన్‌లో 1996–97 పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. చిన్న నాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగినప్పుడే గురువులకు ఆనందమన్నారు.



ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



పాలకుర్తి: విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ చేస్తున్న సర్పంచ్ కొమురయ్య




జనగామ రూరల్ : విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేసిన సాధిక్

పాలకుర్తి : మండలంలోని గూడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గుగ్గిళ్ల ప్రేమ్ శిరీషా–ప్రేమ్‌కుమార్ నవదంపతులు ఆదివారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. చుక్కా రామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో 70 మంది విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు అందించారు. సర్పంచ్ మంద కొమురయ్య, చిక్కుడు రాములు మాట్లాడుతూ విద్యార్థులకు ఏకాగ్రతతో చదివి విద్యకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనగామ రూరల్: మండలంలోని పెంబర్తి మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో 75 మంది విద్యార్థినులకు పదో తరగతి వార్షిక పరీక్షలు పురస్కరించుకుని ఆదివారం సాధిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సాధిక్ అలీ ఆధ్వర్యంలో స్టేషనరీ, బ్యాగులు ఉచితంగా పంపిణీ చేశారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి, జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండేలా చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇందిర, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

అంజన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

దేవరుప్పుల : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముసిగుంపుల అంజయ్య అకాల మరణం పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ జనగామ జిల్లా తాజా మాజీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి, టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణనాయక్ అన్నారు. ఆదివారం తెల్లవారుజామున చిన్నమడూరులో గుండెపోటుతో మృతి చెందిన అంజయ్య మృతదేహంపై పార్టీ జెండా కండువా కప్పి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. మృతుని భార్య ఉపేంద్ర, కొడుకులు హరీష్‌లను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి జంగా రాఘవరెడ్డి రూ.50 వేలు. డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్ రూ.10వేలు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి రూ.5 వేలు, ఎస్సీసెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, అల్లం ప్రదీప్‌రెడ్డిలు కలిసి రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం అందించారు. పరామర్శించిన వారిలో సీనియర్ నాయకులు దశరథ, ధర్మారెడ్డి, నరేష్, మాజీ ఎంపీపీ ఉప్పలయ్య, యాకసోమయ్య, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎల్లయ్య, సజ్జన్, షబ్బీర్, యాకస్వామి, ఎంపీటీసీ మహ్మద్ జాకీర్, అనిల్, ఉన్నారు.



అంజయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రాఘవరెడ్డి

నేడు హాథ్ సే హాథ్ జోడో యాత్ర

జనగామ: మండలంలోని గోపిరాజుపల్లి, పెద్దపహాడ్, ఓబుల్‌కేశ్వాపూర్, పెద్దరామన్‌చర్ల, సిద్దెంకి గ్రామాల్లో సోమవారం హాథ్ సే హాథ్ జోడో అభియాన్ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని యూత్ నాయకులు క్రాంతి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమా నులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం పిలుపునిచ్చారు.

పండుగను పవిత్రంగా జరుపుకోవాలి



సరుకులను అందిస్తున్న యాకూబ్ పాషా

బచ్చన్నపేట : ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని పవిత్రంగా జరుపుకోవాలని జనగామ జిల్లా సామాజిక సేవకులు మహమ్మద్ యాకూబ్ పాషా అన్నారు. ఆదివారం మండలంలోని ఇటుకాలపల్లిలో హమ్ సాత్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో బస్తీ సే లేకే గావ్ తక్‌కిద్ మత్ అనే నినాదంలో భాగంగా పేద ముస్లింలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులకు సరిపడా సరుకులను ఒక్కో ముస్లిం కుటుంబానికి అందించామన్నారు. అదే తరహాలో మారుమూల గ్రామాల్లోని మజీద్ ఇమామ్లను, ముస్లిం పేద మధ్య తరగతి కుటుంబాలను పలువురు ఆదుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

‘పది’ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

స్టేషన్‌ఘన్‌పూర్ : నేటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు మండల పరిధిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల నోడల్ అధికారి అజామోయినొద్దీన్ తెలిపారు. డివిజన్ కేంద్రంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండల పరిధిలో మొత్తం ఏడు సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్, ఇప్పగూడెం, శివునిపల్లి, ఛాగల్లు జడ్పీఎస్ఎస్‌లు, నమిలిగొండ మాడల్ స్కూల్, ఘన్‌పూర్ సోషల్ వెల్ఫేర్ స్కూల్, హోళీక్రాస్ స్కూల్‌లో సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. మొత్తంగా 1005 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. ఏడు పరీక్ష కేంద్రాలకు గాను 66 మంది ఇన్విజిలేటర్లు, ఏడుగురు సీఎస్‌లు, ఏడుగురు డిపార్ట్‌మెంటల్ అధికారుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు.
చిల్పూరు : మండలంలోని మల్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సెంటర్లలో సోమవారం నుంచి ప్రారంభమయ్యే పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నోడల్ అధికారి పుప్పాల రవీందర్‌రావు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలో రెండు సెంటర్లు మల్కాపూర్–ఎ, మల్కాపూర్–బి లుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు బాగా రాసి వందశాతం ఉత్తీర్ణతతో జిల్లా స్థాయిలో మండలాన్ని మొదటి స్థానంలో ఉంచాలని విద్యార్థులకు సూచించారు.
పాలకుర్తి టౌన్: మండలం కేంద్రంలో పదో తరగతి పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 680 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు విద్యశాఖ మండల నోడల్ అధికారి యాకయ్య తెలిపారు. మండల కేంద్రంలో నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష సమయానికి ఐదు నిమిషాలు ఆలస్యమైనా పరీక్ష కేంద్రాలకు అనుమతించబోమని తెలిపారు.



ఘన్‌పూర్ : హాల్‌టికెట్ నంబర్లు వేస్తున్న సిబ్బంది

ముగిసిన దుర్గామాత ఉత్సవాలు



దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ కడియం

రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన దుర్గామాత ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. శనివారం అర్ధరాత్రి దాటాక దుర్గామాతకు గ్రామస్తులు డప్పుచప్పుళ్ల మధ్య బోనాలతో ఊరేగింపుగా బయలుదేరారు. గ్రామంలోని బొడ్రాయి వద్దకు బోనాలతో చేరుకొని అక్కడి నుంచి శివసత్తుల పూనకాలతో దుర్గామాత ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించారు. దుర్గామాతకు మహిళలు భక్తి శ్రద్ధలతో ఒడిబియ్యం పోసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు, కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ చీమల పాటి రవీందర్ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దొరగొల్ల ఐలమ్మ, గ్రామ పెద్దలు దొరగొల్ల యాదగిరి, పుల్ల అబ్బయ్య, మేకల శంకరయ్య, కాసర్ల లక్ష్మయ్య, నూనె వెంకటమల్లు, పండుగ ఉప్పలయ్య, పయ్యావుల కిష్టయ్య, గన్నోజు మధు, కొండ అశోక్, నూనె మల్లేష్, మహేందర్, యాదగిరి, ఐలయ్య, నవీన్, సురేష్, నరేష్ పాల్గొన్నారు.

నగదు బదిలీ చేసి ప్రభుత్వం ఆదుకోవాలి

దేవరుప్పుల : నగదు బదిలీతో గొర్రెలు, మేకల పెంపకందారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షుడు భూమండ్ల కుమారస్వామి అన్నారు. ఆదివారం మండలంలోని కోలుకొండలో నిర్వహించిన సొసైటీ సభ్యుల మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమల అభివృద్ధి కోసం మొదటి విడతలో లబ్ధిదారుల కంటే బ్రోకర్లకే లాభం చేకూరిందన్నారు. కనీసం రెండో విడతనైనా గొల్ల కురుమలకు నేరుగా అకౌంట్లోకి నగదు బదిలీ చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా కొన్ని వందల గొర్రెలు చనిపోతే బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బూమాండ్ల పెద్ద సోమయ్య, ఉల్లి ఎల్లయ్య, సొసైటీ అధ్యక్షులు నాయని యాదగిరి, ఉపాధ్యక్షులు వాసర్ల మల్లయ్య, కార్యవర్గ సభ్యులు కుమార్, స్వామి, సంపత్, పరుశరామ్, చిన్న కుమార్, వల్లపు కుమార్, పెద్ద నర్సయ్య, భాస్కర్, కొమరయ్య, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న పెంపకందారులు

బాలయేసులో ఘనంగా మట్టల పండుగ



దేవరుప్పుల: స్కూల్‌లో మట్టల పండుగ ప్రార్థనలు చేస్తున్న ఫాదర్ దిలీప్‌కుమార్

దేవరుప్పుల : మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో మట్టల పండుగను పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంటు బ్రదర్ జేసురాజు ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన సూర్యాపేట హోళీఫేయిత్ ఫాదర్ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచశాంతి కోసం జన్మించిన యేసు ప్రాశస్త్యంతోనే శాంతి సమాజం తయారైందన్నారు. మానవుడు చేసిన తప్పిదాలను ఆత్మపరిశీలన చేసుకొని పరిసరాల అభివృద్ధికి పాటుపడేలా యేసు మార్గదర్శకుడిగా మారాడన్నారు. పదోతరగతి పరీక్షల విద్యార్థుల అభ్యున్నతి కోసం ఆయన ఆశీస్సులు అందించారు.

చర్చిలో మట్టల ఆదివారం

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల జేరం మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో మట్టల ఆదివారం సందర్భంగా మట్టలు పట్టుకొని సువార్తను ప్రకటించారు. సంఘ కాపరి రెవ ఏ ప్రవీన్‌కుమార్, అధ్యక్షుడు జగ్గం ఆనంద్, కార్యదర్శి నల్ల రాహుల్, కోశాధికారి కొంద్ర ప్రవీణ్, సంఘ నాయకులు యోనా, రాజు, విల్సన్, అజయ్,ప్రభు, కిరణ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

6న హనుమాన్ శోభాయాత్ర

జనగామ: జిల్లా కేంద్రంలో ఈ నెల 6న హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించ తలపెట్టిన వీర హనుమాన్ శోభాయాత్ర కరపత్రాన్ని వీహెచ్‌పీ నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలో జరిగిన వీహెచ్‌పీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సంఘ పట్టణ అధ్యక్షుడు గునిగంటి రామక్రిష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శోభాయాత్ర రైల్వేస్టేషన్ నుంచి నెహ్రూపార్క్ మీదుగా బస్టాండ్ చౌరస్తా శివాజీ చౌక్ వరకు భారీ ర్యాలీతో వెళ్తుందన్నారు. హిందూ సంఘాల ప్రతినిధులు, హనుమాన్ భక్తులు, హిందూ బంధువులు తరలివచ్చి, మనశక్తిని చాటి చెప్పాలన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను మానుకోవాలి

తరిగొప్పుల: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను మానుకోవాలని ప్రజా పోరు యాత్ర కన్వీనర్ తక్కళ్లపల్లి శ్రీని వాస్‌రావు డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరు యాత్ర ఆదివారం మండలానికి చేరుకుంది. జిల్లా కార్యదర్శి, సీహెచ్ రాజారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాతూరి సుగుణమ్మ, మండల కార్యదర్శి గుంటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

పోరుయాత్రను విజయవంతం చేయాలి

జఫర్‌గఢ్ : ప్రజా సమస్యలపై చేపట్టిన ప్రజా పోరుయాత్రను విజయవంతం చేయాలని సీపీఐ మండల నాయకులు ఎండీ యాకుబ్‌పాషా కోరారు. పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి వాల్‌పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమ యంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. బీజేపీ మోసపూరిత విధానాలను ప్రజల్లో ఎండగట్టేందుకు సీపీఐ ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్రను చేపట్టినట్లు చెప్పారు. ఈ యాత్రను ఏప్రిల్ 5న హన్మకొండలో ముగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు.


రోడ్డు ప్రమాదంలో బాలుడికి గాయాలు

చిల్పూరు: స్టేషన్‌ఘన్‌పూర్ బస్టాండ్ సమీపంలోని జాతీయ రహదారి దాటుతుండగా హైదరాబాదు నుంచి హన్మకొండకు వేగంగా వెళ్తున్న కారు ఢీకొనడంతో బాలుడికి తీవ్రగాయాలైన సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. మండలంలోని పల్లగుట్టకు చెందిన ఇసురం రాజు ఘన్‌పూర్‌లో పనిఉండగా ఆటోలో బయలు దేరుతుండగా కుమారుడు చరణ్ తాను వస్తాననడంతో తీసుకొచ్చాడు. పని ముగిశాక బయలు దేరే ముందు ఫల్లి కావాలని అనడంతో అదే గ్రామానికి చెందిన అజారుద్దీన్‌తో పంపాడు. ఫల్లి తీసుకుని రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన కారు బాలున్ని ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

జనగామ: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేవీఎల్ఎన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బాణాపురం ఇందిరమ్మ కాలనీలో పోలింగ్ బూత్ స్వశక్తికరణ్ కార్యక్రమంలో భాగంగా ఇన్‌చార్జ్ ఘనపురం కార్తీక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బూత్‌ల వారీగా పార్టీని మరింత పటిష్టం చేయాలన్నారు. పోలింగ్ బూత్ అధ్యక్షురాలిగా నీలిమను నియమించగా పలువురు సభ్యులను ఎన్నుకున్నారు.

కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి



చిల్పూరు: సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్యలు అన్నారు. మండలంలోని వెంకటాద్రిపేటలో ఆదివారం దుర్గమ్మ ఆలయం, మహిళా సంఘం భవన నిర్మాణ పనులకు వారు శంకుస్థాపనలు చేశారు. సర్పంచ్ కందుల రఘుపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తామన్నారు. ఎంపీపీ సరిత మాట్లాడుతూ మహిళా సంఘం భవన నిర్మాణ పనులకు తన వంతు సహకారాన్ని అందిస్తానన్నారు. సమావేశంలో ఎంపీటీసీ ఎన్నకూస కుమార్, చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, నాయకులు బొమ్మిశెట్టి బాలరాజు, భూక్య రమేష్, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, రంగు హరీష్, రంగు రమేష్, తాడగోని రాధ, రేణుక, శారధ, అనిత, జ్యోతి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.